ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ కొండవేన సుధాకర్, S/o. ఓదెలు, Age: 31, Occ: Business, H.No. 2-11/A, Vill: నాగెపల్లి, మం॥ రామగిరి జిల్లా: పెద్దపల్లి, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్ జిల్లా మంథని రెవెన్యూ మండలం/మండల పరిషత్, రామగిరి గ్రామపంచాయితి నాగెపల్లి రెవెన్యూ గ్రామము నాగెపల్లి కోడ్ నెం. 2008006 గ్రామములోని ఆర్.సి.సి. కప్పు గల ఇల్లు నెం. 2-75 అసెస్‌మెంట్ నెం. 238, ఎ.సి.సి. కట్టబడిన విస్తీర్ణం 360 చ.ఫీట్లు సరియగు 40.00 చ.గజాల ఖాళీ స్థలం విస్తీర్ణం 1818.0 చ॥ఫీట్లు సరియగు 202 చ.గజాలు మొత్తం స్థలం విస్తీర్ణము 2178.0 చ॥ఫీట్లు సరియగు 242 చ॥గజాలు, లో కల ఈ హద్దులు.

తూర్పు : తీగల రాజయ్య గారి ఇల్లు
పడమర : జి.పి. రోడ్డు
ఉత్తరం : తాటి శ్రీనివాస్ గారి ఇల్లు
దక్షిణం : నారకట్ల కనకయ్య గారి ఖాళీస్థలం

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ మంథని వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- **పిన్నింటి అశోక్**, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మాదాసు శ్రీనివాస్, S/o. చంద్రయ్య, Age: 27, Occ: బిజినెస్, H.No. 3-103, పాలకుర్తి, బసంత్‌నగర్ గ్రామం, రామగుండం మండలం, జిల్లా: పెద్దపల్లి, పాలకుర్తి గ్రామం, శివారు కోడ్ నెంబరు 2007030 పరిధిలోని సర్వే నెంబరు 116, లోని విస్తీర్ణం 484 చ.గ.లో సరియగు 404.67 చ.మీ (ఇంటి నెం. 3-103 కు సమీపంలో) గల ఖాళీ స్థలం, లో కల ఈ హద్దులు.

తూర్పు : 16 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
పడమర : 12 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
ఉత్తరం : వేల్పుల లక్ష్మయ్య గారి ఖాళీస్థలం
దక్షిణం : మాదాసు సతీష్ కుమార్ గారి ఖాళీస్థలం

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్షయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (5) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- **పిన్నింటి అశోక్**, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Konukati Malla Reddy, S/o. Rajaiah, Age: 50 years, Occ: Agriculture, R/o: H.No. 6-57, Ushannapally H/o: Gangaram village Srirampur mandal of Peddapally dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 4 (Four days) from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Ushannapally H/o: Gangaram village, in survey number 387/ఉ to an extent of Ac. 0-03 1/2 guntas its equivalent to an extent of 423.50 Square yards, its equivalent to an extent of 354.08 Square meters, within the boundaries
North: GP Road
South: House of Gone Raji Reddy
East: Open place of Konukati Muthaiah
West: Open place of Pendly Sampath Reddy
Is situated Ushannapally H/o: Gangaram village Srirampur mandal of Peddapally dist.
Date: 23-03-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

నమస్తే తెలంగాణ CLASSIFIED

ప్లాట్లు అమ్మబడును

★KNR TO HYD తిమ్మాపూర్ స్టేజి దగ్గర 220 గజాల ప్లాట్ మరియు ఇంద్రానగర్ హైవే7 దాబా దగ్గర 181 గజాల ప్లాట్ అమ్మబడును. సంప్ర॥ సెల్ : 95500030002.
NTK-00000

WANTED

jobs Apply Now!

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.
NT-311873-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కారుణ్య నియామకాల ఘనత కేసీఆర్‌దే..

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, మార్చి 23: రాష్ట్రం సాధించు కున్నాక సింగరేణి సంస్థను కాపాడింది కేసీఆరేనని, నాటి ప్రభుత్వాలు కారుణ్య నియామకాలను పోగొ డితే కేసీఆర్ పట్టుబట్టి తిరిగి అమలు చేయించారని, ఇప్పుడు ఎన్నికలు రాగానే వస్తున్న కార్పొరేట్ వ్యక్తులు కావాలా ? కార్మికుడు కావాలా? కార్మికులు ఆలో చించి ఓటు వేయాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల తో మాట్లాడారు. తాను ఈ ప్రాంతానికి చెందిన బిడ్డగానే గాకుండా సింగరేణి కార్మికుడిగా కూడా పని చేసిన అను భవం ఉందన్నారు. రాష్ట్రాన్ని సాధించు కొని తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకవచ్చి మళ్లీ వాళ్ల చేతిలోనే పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లోనైనా సింగరేణి కార్మికులు ఆలోచించి బీఆర్ఎస్‌కు ఓటు వేసి తనను గెలిపిం చాలని కోరారు. సింగరేణిలో కారుణ్య నియా మకాల తో వారసులకు ఉద్యోగాలు ఇప్పించిన ఘనత బీఆర్ ఎస్‌దేనన్నారు. ఇంకా ఎన్నో హక్కులు సాధించి పెట్టి న కేసీఆర్‌ను ఆదరించాల్సిన బాధ్యత కార్మికులపై ఉందన్నారు.

కాంగ్రెస్ పాలనపై వంద రోజుల్లోనే వ్యతిరేకత

'కాంగ్రెస్ సర్కారు బండారం బట్టబయలైంది. ఆచరణ సాధ్యం కాని హామీలు, అసత్యప్రచారంతో గద్దెనెక్కినట్లు ప్రజలకు అర్థమైపోయింది. వంద రోజుల్లోనే వారి పాలనపై వ్యతిరేకత వ్యక్తమవుతున్నది' అని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. శనివారం గోదావరిఖనిలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లా డారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి గులాబీ జెండా ను ఎగురవేసేవిధంగా నాయకులు, కార్యకర్తలు నిర్విరా

యైటింక్లయిన్ కాలనీ : మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్

మంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణకు వ్యాపారాలు మాత్రమే తెలుసని, ఆయనను గెలిపిస్తే ఫలితం శూన్యమన్నారు. బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు ఈ ప్రాంతంపై అవగాహన లేదని, ఆయనకు వేసిన ఓటు నిరర్థక మవుతుందన్నారు. కొప్పుల ఈశ్వర్‌కు సింగరేణిలో 26 ఏండ్లపాటు కార్మికుడిగా పనిచేసిన అనుభవమున్నదని, ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉన్నదని, ఆయన్ను గెలిపిం చుకుంటేనే ప్రజలకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలియజెప్పాలని సూచించారు. పీటీ స్వామి, మురళీధర్ రావు, ఆముల నారాయణ, కవిత సరోజిని ఉన్నారు.

కార్మికులకు అండగా ఉంటా

పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా తనను ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటే అండగా ఉంటానని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శనివారం 11వ గనిలో కార్మికులను కలిసి మాట్లాడారు. తాను సింగరేణి కార్మికుడిగా పని చేశానని, కార్మికులు అంటే తనకు ఎంతో అభిమానమని చెప్పారు. మీలో ఒకడిగా తమ ను ఆదరించి ఎంపీగా అవకాశం ఇవ్వాలని కోరారు. సింగరేణి అభివృద్ధికి, కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటు పడుతానని హామీ ఇచ్చారు. తనకు ఎంపీగా అవకాశం కల్పిస్తే సింగరేణి కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా పని చేస్తానని, సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులున్నారు.

ఎంపీగా ఆశీర్వదించండి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 23 : పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా తనను గెలిపిస్తే కార్మికులను అండగా ఉంటానని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆర్జీ-2ఏరియాలోని వర్క్‌షాప్‌లో కార్మికులను కలిసి మాట్లా డారు. కార్మిక బిడ్డగా, కార్మికుడిగా కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేశానని చెప్పారు. పదేండ్లలో తొలి సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులకు అనేక హక్కులు అమలు చేశా రని గుర్తు చేశారు. ఇందులో ప్రధానంగా కారుణ్య రూపంలో వారసత్వ ఉద్యోగాల అమలు, 32శాతం లాభాల వాటా, కార్మిక క్వార్టర్లలో ఏసీ సౌకర్యం, కారుణ్య ఉద్యోగాల్లో మహి ళలకు అవకాశం తదితర ఎన్నో సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు. సింగరేణి కార్మికులకు ఐటీ రద్దు చేయాలని కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని గుర్తు చేశారు. తనకు అవకామిస్తే కార్మికుల పక్షాన ఐటీ రద్దు కోసం మీ గొంతుకనై పోరాడుతానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు మేడి సదా నందం, నాయకులు దాసరి బాలరాజు, బేతి చంద్రయ్య, నారాయణదాసు మారుతి, సురేందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి

కార్మికులకు అండగా టీబీజీకేఎస్

- స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, మార్చి 23: కార్మికుల హక్కుల సాధనకు రెండు దశాబ్దాలుగా పోరా డుతున్న గులాబీ జెండానే కార్మికులకు అండగా నిలుస్తున్నదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యా ల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖనిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నూనె కొమురయ్య అధ్యక్ష తన నిర్వహించిన టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక హక్కుల సాధనకు అవిశ్రాంతంగా పోరాడుతున్న టీబీజీకేఎస్‌ను అంతం చేయ డం ఎవరితరం కాదన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో టీబీజీకేఎస్ కీలక పాత్ర పోషిం చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా కార్మి క సంఘాన్ని పునర్నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గని స్థాయి నుంచి కేంద్ర కమిటీ వరకు పటిష్టమైన నాయకత్వాన్ని నియమిం చుకోని ముందుకు వస్తామన్నారు. సింగరే ణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కార్మి కుల కోసం పనిచేయడం లేదని విమర్శిం చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామన్నారు. గుర్తింపు సంఘంగా పనిచేసిన 11 ఏళ్ల కాలంలో 75 కార్మిక హక్కులను సాధించామని వివరిం చారు. అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర అధ్యక్షుడు బీ వెంక ట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య ఇదివరకు సంఘానికి రాజీనామాలు చేయగా ఈ వ ర్కింగ్ కమిటీ సమావేశం ఏక గ్రీవంగా ఆమో దించింది. ఇక్కడ 11 డివిజన్ల నుంచి యూ నియన్ నాయకులు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, మేడిపల్లి సంపత్, బడికల సంపత్‌కుమార్, పెట్టం లక్ష్మణ్, రాజశేఖర్, మంగీలాల్, వడ్డె పల్లి శంకర్, జహీద్‌పాషా, పర్లపల్లి రవి, మాదాసి రామమూర్తి, ఐలి శ్రీనివాస్, సంప త్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, బడితల సమ్మయ్య, కాపు కృష్ణ, కిరణ్‌కుమార్, తుమ్మ శ్రీనివాస్, హరిప్రసాద్, మురళి, తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి

- 8 మందికి గాయాలు..ఒకరి పరిస్థితి విషమం

జూలపల్లి, మార్చి 23 : జూలపల్లిలోని ఈజీఎస్ కూలీలపై తేనెటీగలు దాడి చేశాయి. ఈ ఘటనలో 8 మంది కూలీలు గాయపడ్డారు. చాలా మంది పరుగెత్తి ప్రాణాలు దక్కించుకు న్నారు. ఎస్సారెస్పీ డీ-83 ప్రధాన కాల్వ పరిధిలోని 9 ఆర్ ఉప కాల్వను శుభ్రం చేయడానికి శనివారం 102 మంది కూలీలు వెళ్లారు. ఈ క్రమంలో కాల్వ ఒడ్డున ఉన్న ఓ చెట్టుపై తేనెటీగలు గమనించక పనుల్లో నిమగ్నమయ్యారు. ఒక్కసా రిగా తేనెటీగలు దాడి చేయడంతో గడ్డం మల్లారెడ్డి, చొప్పరి లక్ష్మి, చొప్పరి అంజవ్వ, దారవేని సరవ్వ, ఆవుల మల్లవ్వ, మానుమండ్ల రవీందర్, ఫీల్డ్‌అసిస్టెంట్ పాటకుల నర్సయ్య గాయపడ్డారు. ఏపీవో సదానందం, మరికొంత మంది కూలీలు వెంటనే అప్రమత్తమై మండల కేంద్రంలోని సర్కా రు దవాఖానకు తరలించారు. కూలీలకు వైద్యాధికారి సంప త్‌రెడ్డి, సిబ్బంది చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన మెండె రాజవ్వను కరీంనగర్‌లోని ప్రభుత్వ దవాఖా నకు తరలించారు. రాజవ్వ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నారు.

వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

కాల్వశ్రీరాంపూర్, మార్చి23: మొట్లపల్లిలో నూతనంగా నిర్మించే దేవాలయం వద్ద అదే గ్రామానికి చెందిన గర్రెపెల్లి నారాయణ-వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు గర్రె పెల్లి సంపత్, కుమార్, మనోహర్, వెంకటేశ్వర్లు, దయా సంద్, రత్నాకర్ శనివారం వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టారు. దాతలను గ్రామస్తులు అభినందించారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచులు తులా మనోహర్‌రావు, గోనే శ్యాం, గ్రామస్తులు దొమ్మటి రవి, శంకర్, శ్రీనివాస్, రాజేశం, వెంకటేశ్, రమణారెడ్డి, సమ్మయ్య, తిరుపతి ఉన్నారు.

కార్పొరేట్ జీఎంకు సన్మానం

గోదావరిఖని, మార్చి 23: సింగరేణి కొత్తగూడెం కార్పొ రేట్ సర్వే జీఎంగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ఆర్జీ-1 ఏరియా సందర్శనకు వచ్చిన జైనులబద్దిన్‌ను శనివారం జీఎం కార్యాలయంలో జీఎం చింతల శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ వోటు జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారా యణ, ప్రభాకర్, ఆంజనేయ ప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, సారంగపాణి, జితేందర్ సింగ్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మంథని, మార్చి 23: మంథని ఆర్డీవో కార్యాలయ ఆవ రణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్డీవో హనుమా నాయక్ శనివారం ప్రారంభించారు. వేసవిని దృష్టిలో పెట్టు కొని కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాగునీటి ఇబ్బంది కల గకుండా చలి వేంద్రం ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్ర మలో డీఏవో తూము రవీందర్, ఆర్డీవో కార్యాలయ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

28న ఇసుక వేలం

మంథని, మార్చి 23: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఇసుకను ఈ నెల 28న వేలం వేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మొత్తం 85 టన్నుల ఇసుక వేలం వేయనున్నట్లు పేర్కొ న్నా రు. వేలంలో పాల్గొనే వారు రూ. 5వేలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. వేలం అనంతరం డిపాజిట్ డబ్బులు తిరిగి ఇస్తామని వివరించారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అవగాహన సదస్సు

పెద్దపల్లి, మార్చి23: తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ కుట్టు మిషన్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మిషన్లతో క్లాత్ కట్టింగ్ చేయడంపై మహిళలకు శిక్షణ ఇచ్చారు. టైలరింగ్ శిక్షణతో ఉపాధి పొందే మహిళలను స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ కుట్టడానికి గుర్తించామని రిస్పోర్స్ పర్సన్ అంజలి తెలిపారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య రాణి మాట్లాడారు. ప్రతి మహిళ పథకాలపై అవగాహన కలిగి ఉండాన్నారు. డీఆర్డీవో రవీందర్, రవికుమార్ ,ఏపీఎం కళ్యాణి, సరస్వతీ, రమ్య, ప్రతిభ పాల్గొన్నారు

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

జూలపల్లి, మార్చి 23 : కుమ్మరికుంటలో నిర్మించిన రామాలయంలో ఆదివారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యు లు తెలిపారు. దాదాపు రూ.80 లక్షలతో అన్ని హంగులతో ఆలయాన్ని సుందరంగా నిర్మించారు. తొలి రోజు దేవతా మూర్తుల విగ్రహాలతో శోభాయాత్రతో వేడుకలు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

ఉత్తమ ఆశాకార్యకర్తగా విజయ

ముత్తారం, మార్చి 23: మండలంలోని పారుపల్లి గ్రామం లో ఆశా కార్యకర్త విజయ గ్రామంలో ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను గుర్తించి శనివారం విజయకు పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రం అందించారు. విజయను తోటి సిబ్బంది, గ్రామ ప్రజలు అభినందించారు.

పాఠశాలల్లో ముందస్తు హోలీ వేడుకలు

మంథని, మార్చి 23: మంథనిలో శ్రేష్ఠ కిడ్స్ పాఠశా లలో శనివారం ముందస్తు హోలీ వేడుకలు నిర్వహిం చారు. విద్యార్థులంతా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుం టూ కేరింతలు కొట్టారు. విద్యార్థులకు మన పండుగలపై అవగాహన కల్పించేందుకు వేడుకలు నిర్వహిస్తున్నా మని కరస్పాండెంట్ క్రాంతికుమార్ తెలిపారు.

కమాన్‌పూర్, మార్చి 23: మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో ముందస్తుగా హోలీ సంబురాలు జరిపారు. కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజ మణి, భూలక్ష్మీ, శారద, సుమలత పాల్గొన్నారు.

ధర్మారం,మార్చి23: కటికనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు నిర్వహించారు.

మంథని : రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

ఇన్‌చార్జి హెచ్ఎం నూతి మల్లన్న పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో టీచర్ రాపర్తి రోజా, విద్యా వలంటీర్ పొన్నం సంధ్య పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర కాపర్‌వైర్ దొంగల ముఠా అరెస్ట్

జ్యోతినగర్, మార్చి 23: అంతర్రాష్ట్ర కాపర్‌వైర్ దొంగల ముఠా ఎన్టీపీసీ పోలీసులకు చిక్కింది. వీరి నుంచి రూ. లక్ష విలువైన 100 కిలోల కాపర్ వైర్, ట్రాలీ ఆటో, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి ఎన్టీపీసీ ఠాణాలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్ వివరాలు వెల్లడించారు. గోదావరిఖని రాజీవ్‌నగర్‌కు చెందిన గుర్రాల చంటి, గుర్రా ల రాజేశ్, కోట వంశీ, కోట రాజేశేఖర్, కోట సంతోష్, మార్కండేయకాలనీకి చెందిన గుర్రాల మనోజ్, సంజయ్ నగర్‌కు చెందిన గుర్రాల సుధాకర్, రాజశేఖర్, కోట సతీశ్, విజయ్‌సింగ్, ఎల్లేశ్ స్నేహితులు. జల్సాల కోసం చోరీలకు అలవాటు పడ్డారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లను పగుల గొట్టి కాపర్ వైర్ చోరీచేసి అమ్ము కొని వచ్చిన సొమ్ముతో జల్సాలు చేశారు. ఇటీవల కాలంలో తరచూ ఇలాంటి చోరీలు జరుగుతుండంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఠాసభ్యులు వస్తున్నా రనే సమాచారం మేరకు ఎన్టీపీసీ ఎస్ఐ, గోదావరిఖని డివి జన్ క్రైమ్ టీమ్‌తో కలిసి శనివారం స్థానిక గౌతమినగర్ సెంటర్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో ట్రాలీ ఆటోలో చోరీ చేసిన 100 కిలోల కాపర్‌వైర్‌ను గుర్రాల చంటి, గుర్రాల సుధాకర్, కోట వంశీ తరలిస్తు న్నారు. వారి ముందు బైక్‌పై గుర్రాల మనోజ్, గుర్రాల రాజేశ్ ఎన్టీపీసీ వైపు వస్తుండగా పోలీసులకు చిక్కారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. వీరిపై మంథని, గోదా వరిఖని, వన్‌టౌన్, టూటౌన్, అంతర్గాం, కమాన్‌పూర్, పెద్దపల్లి, జగిత్యాల పోలీ స్టేషన్లలో 18 కేసులు నమోద య్యాయని ఏసీపీ వెల్లడించారు. నేరాన్ని ఛేదించేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందికి ఏసీపీ రివార్డులు అందజేసి అభినందించారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

పెద్దపల్లి, మార్చి23: లింగనిర్ధారణ పరీ క్షలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని డీఎం హెచ్‌వో కే ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. సమీకృత కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో జిల్లా స్త్రీ సాధికారిత కేంద్రం సమన్వయంతో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం -1994, ఎంటీపీ యాక్ట్‌పై శనివారం అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, గర్భస్థ శిశు వుగా ఉన్నప్పుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేసి నట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించు కున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం రూ. పదివేల జరిమానా, మూడే ళ్ల వరకు జైలు శిక్ష ఉంటుదని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ కేవీ సుధాకర్ రెడ్డి, సీహెచ్ స్వప్న, డోరకమ్మ, ఎస్ వెంకటేశ్వర్లు, ప్రతాపరెడ్డి, మధుసూదన్, ప్రభాకర్ గారు, రాజేందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కోల్‌సిటీ, మార్చి 23: రామగుండం నగర పాలక సంస్థ 11వ డివిజన్ పరిధి భగత్‌సింగ్ నగర్‌లో గల పోచమ్మ గుడిలో అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన చేయించిన కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్‌ను అభినందించారు. అనం తరం భారీ ఊరేగింపుగా బోనాల వేడుక నిర్వ హించారు. కార్యక్రమంలో బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ

ధర్మారం,మార్చి23: కొత్తూరు గ్రామాని కి చెందిన కొలుముల దామోదర్ యాదవ్ ఎన్ఆర్ఐ (కెనడా) పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు పుస్తకాలు వితరణ చేశారు. గ్రూపు పరీక్షల సిద్ధం కావటానికి దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ద్వారా రూ.వే విలువైన పుస్తకాలను అందించాలని సంకల్పించారు. దీంతో తన ఫౌండేషన్ ద్వారా పుస్తకాలు కొని శనివారం దామోదర్ యాదవ్ తండ్రి ఫౌండేషన్ చైర్మన్ కొలుముల గంగన్న స్వామి వివే కానంద డిగ్రీ కళాశాల నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జంగ మహేందర్, ఆవుల మహేశ్, కళాశాల ప్రిన్సిపల్ కొమురయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లంపల్లిలో నీళ్లున్నా ఎండుకివ్వడం లేదు

- అధికారంపై ఉన్న ధ్యాస.. ప్రజలపై లేదా..?
- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

ఎండిన పంటలను పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని రూరల్, మార్చి 23: ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెకుల్లో నీళ్లు ఉన్నా ఎండుకివ్వడం లేదని, అధికారంపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదా అని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రశ్నించారు. పార్టీ గేట్లు తెరిచే బదులు ప్రాజెక్టుల గేట్లు తెరిచి నీళ్లివ్వాలని సూచించారు. శనివారం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఏ ఒక్క రైతు కూడా నీళ్ల కోసం రోడ్డెక్కిన దాఖలాలు లేవని, చివరి ఆయకట్టుకు పుష్కలంగా నీరందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని చెప్పారు. కానీ, నీళ్లివ్వకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్‌దేనని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ వంద రోజుల పాలనలో రోజుకో చోట రైత